క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



పాన్‌గల్: మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమవడంతో పాటు మరికొన్ని కోతలకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినా.. నేటికీ కొనుగోళ్లు ప్రారంభించలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం గ్రామస్తులు, చిన్నారులు రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లటానికి బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్ స్థానికులతో కలిసి వనపర్తి డిపో మేనేజర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందించారు. కంభాళాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని మేనేజర్ హామీ ఇచ్చారు.

ఆర్థికసాయం అందజేత



పెబ్బేరు రూరల్: మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన బొల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు మేఘారెడ్డి సూచన మేరకు మండల నాయకులు గ్రామంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాఘవేంద్రచారి, మల్లికార్జున్, విష్ణు, కుమార్, నేతుల చెన్నయ్య, మశన్న, ప్రసాద్ ఉన్నారు.

4 లీటర్ల సారా పట్టివేత

పాన్‌గల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో 4 లీటర్ల నాటుసారా లభించిన ఘటన శనివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. హెచ్‌సీ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శాగాపూర్‌తండాలో మూడావత్ సాలమ్మ అనే మహిళ నాటుసారా విక్రయిస్తున్నారనే సమాచారంలో ఆమె గృహంలో తనిఖీలు నిర్వహించగా 4 లీటర్ల సారా లభించినట్లు ఆయన పేర్కొన్నారు. సారాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు. అక్రమంగా మద్యం, సారాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

అర్చకులకు వేతనాలు చెల్లించాలి

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లాలోని ధూపదీప నైవేద్యం కింద ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు 5 నెలల వేతనాలు అందలేదని జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంతాచార్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చకులకు 5 నెలలు కావస్తున్నా జీత భత్యాలు అందక నానా అవస్థలు పడుతున్నారని, పేరుకు మాత్రం రూ.10 వేల వేతనం అని గొప్పగా చెప్పుకుంటున్నారని, కానీ ఇప్పటికీ ఒక నెల జీతం కూడా అందలేదని వాపోయారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల ఇన్‌చార్జి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెబ్బేరు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన రంగాపురం వద్ద ఎన్‌హెచ్ 44 రోడ్డుపై శనివారం రాత్రి చోటుసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలంలోని బునాదిపురం గ్రామానికి చెందిన ఉప్పరి బాలయ్య (45) రంగాపురం వద్ద పెట్రోల్ పంపులో పెట్రోల్ పోసుకోని ఎన్‌హెచ్ 44 రోడ్డుపై వస్తుండగా పొగాకు కంపెనీ వద్ద కర్నూల్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్‌ఐ జగదీశ్వర్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

బీఎస్పీలోకి చేరిక

బిజినేపల్లి: సల్కర్‌పేటలో శనివారం ఆయా పార్టీల నుంచి కార్యకర్తలు బీఎస్పీలో చేరారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు కొనసాగుతుందని, దానికి నిరసనగానే బీఎస్పీలో చేరుతున్నట్లు నాగర్‌కర్నూల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ తెలిపారు.

పెద్దాస్పత్రికి సుస్తీ చేసింది!



రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ఫైల్)

- రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సమస్యలు
- పట్టించుకునేవారు లేక ఇబ్బందుల్లో రోగులు
- సఫాయివాలాతోనే చికిత్సలు

గోపాల్‌పేట: రేవల్లి మండల కేంద్రంలో ఉన్న పెద్దాస్పత్రి (సీహెచ్‌సీ)కి సుస్తీ చేసిందని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వాస్పత్రికి రావడం కంటే ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లడం నయం అనే చర్చించుకునే స్థితికి ఆస్పత్రి వసతులు దిగజారాయి. ఆస్పత్రికి వెళితే సఫాయి పనిచేసే వారు గాయాలకు డ్రెస్సింగ్ చేస్తున్నారని, టెస్టులు చేయాల్సిన వారు చికిత్స అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆస్పత్రిలో ఎంతోమంది రోగులకు ఉచితంగా ఆపరేషన్లు, చికిత్స చేయించుకునేవారు. రేవల్లి చుట్టుపక్కల సుమారు పది కిలోమీటర్ల లోపు ఉన్న గ్రామాల ప్రజలకు ఉచితంగా ఎన్నో వైద్య సేవలు అందించిన ఆస్పత్రి పాలకులు, అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

వసతులు కరువు

ఆస్పత్రిలో పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్నాయని, కరెంటు తీగలు వద్ద సేఫ్టీబాక్సులు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆస్పత్రిలోకి పాము రావడంతో రోగులు భయాందోళనకు గురయ్యారు. కుక్కలు, పందులు ఆసుపత్రిలోనే స్వైరవిహారం చేస్తున్నాయి. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు సుమారు నలభై మంది రోగులు రాగా వారికి చిట్టీలు రాసి అక్కడే లైన్‌లో ఉంచారు. ఆస్పత్రికి సంబంధించి డెవలెప్‌మెంట్ సొసైటీ ఉండగా.. అందులో రేవల్లి ఎంపీపీ, జెడ్పీటీసీ, గోపాల్‌పేట ఎంపీపీ, జెడ్పీటీసీలు సభ్యులుగా ఉంటారు. కానీ ఆస్పత్రి అభివృద్ధి కోసం పనిచేయాల్సిన ఈ కమిటీ స్తబ్ధుగా ఉంటోంది.



ఆసుపత్రిలో ఊడిపడిన పైకప్పు, పక్కనే ఓపెన్‌గా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

పట్టించుకునే నాథుడే లేడు



ఆస్పత్రిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. డాక్టర్లు సమయపాలన పాటించడం లేదు. ఎక్స్‌రే, ఇతర పరీక్షల కోసం నాగర్‌కర్నూల్‌కు రాస్తున్నారు. అంతేకాకుండా వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించే వ్యక్తి రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నాడు. దీంతో టెస్టుల్లో తేడాలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– శ్రీనివాసులు, రేవల్లి

డాక్టర్ల కొరత

రేవల్లి సీహెచ్‌సీలో డాక్టర్ల కొరత వల్ల సమస్య తలెత్తుతోంది. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం. ఎన్నికల తర్వాత పూర్తి స్థాయిలో సిబ్బంది నియమించి సమస్యలు పరిష్కరిస్తాం. శనివారం డాక్టర్ వాహనం టైర్ పంచర్ కావడంతో ఆస్పత్రికి చేరుకునేందుకు ఆలస్యం అయింది.

– రాజ్‌కుమార్, సూపరింటెండెంట్, రేవల్లి సీహెచ్‌సీ

ఆస్పత్రిలో అన్నీ సమస్యలే

వైద్యులు సమయపాలన పాటించక పోవడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు పన్నెండు మంది డాక్టర్లు ఉండాల్సిన వద్ద కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గైనిక్, పీడియాట్రీషన్, రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్, కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్‌తోనే నెట్టుకొస్తున్నారు. దీంతో డాక్టరు ఎప్పుడు ఎవరు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో నెలకోసారి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగేవి కొన్ని నెలలుగా వాటి ఊసేలేదు. ఎక్స్‌రే, ఇతర టెస్టులకు నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు పంపుతున్నారు.

నకిలీ మద్యంపై అప్రమత్తం

కొత్తకోట: నకిలీ మద్యంపై అప్రమత్తత అవసరమని కొత్తకోట ఎక్సైజ్ సీఐ ఓంకార్ తెలిపారు. పట్టణంలోని స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా నకిలీ మద్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మద్యం బాటిళ్ల వివరాలను తెలుసుకునేందుకు వెరిట్ యాప్ వినియోగించాలని పేర్కొన్నారు. దీనికోసం గూగుల్ ప్లే స్టోర్ నుంచి వెరిట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ యాప్ లోని స్కానర్ ద్వారా మద్యం బాటిల్ మూతపై ఉన్న స్టికర్‌ను స్కాన్ చేసినట్లయితే ఆ బాటిల్ ఏ మద్యం షాపుకు చెందిదో, దాని ధర, బ్యాచ్ నెంబర్ తదితర వివరాలు తెలుస్తాయని తెలిపారు. అదే సందర్భంలో అక్రమ మద్యం నిల్వలు, సరఫరా మొదలైన ఫిర్యాదులను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523 కు ఫోన్ చేసి తెలపాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

ప్రతి పంచాయతీలో 10 వేల మొక్కలు



రుక్కన్నపల్లిలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఖిల్లాఘనపురం: మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలో 10 వేల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీఓ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని దొంతికుంటతండా, రుక్కన్నపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ఆయా గ్రామాల్లోని నర్సరీలను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో క్యాంపు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 10 వేల మొక్కలు పెంచాలన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నర్సరీ పనులు ప్రారంభమయ్యాయని, మిగతా అన్ని గ్రామాల్లో ఫీల్డ్‌అసిస్టెంట్లు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎర్ర మట్టితో పాటుగా పశువుల ఎరువు, రసాయన ఎరువులు కలిపి మట్టి సిద్ధం చేసుకోవాలన్నారు.

మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలి

పాన్‌గల్: హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ ఉన్న గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించి ప్రతి నిత్యం నీరు పట్టాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండల కేంద్రంతో పాటు గోప్లాపూర్ గ్రామాల్లో పర్యటించి మొక్కల చుట్టూ గడ్డి తొలగింపు పనులను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో నూతన మొక్కలు నాటాలన్నారు. దీంతో పాటు నర్సరీల్లో నూతన మొక్కల పెంపకానికి అవసరమైన కవర్లు, మట్టిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఉపాధి పనులకు 50 మందికి తగ్గకుండా పనులకు వచ్చేలా సిబ్బంది కృషి చేయాలన్నారు.

వడ్డెర ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దాం



సల్కెలాపురంలో వడ్డెరలతో మాట్లాడుతున్న దాసర్ల భూమయ్య

ఖిల్లాఘనపురం: వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించే వడ్డెర ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి వడ్డెరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సల్కెలాపురం, షాపురం గ్రామాల్లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటుగా వడ్డెర సంఘం జాతీయ నాయకులు జరుపటి ఈశ్వర్, రాష్ట్ర నాయకులు పీట్ల కతల్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో వడ్డెర హక్కులపై చర్చించ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా కోశాధికారి, ఈశ్వర్ యాదగిరి, వనపర్తి పట్టణ అధ్యక్షుడు గోపాల్, మండల అధ్యక్షుడు అంజనేయులు, బాచుపల్లి రాములు, ఆనంద్, ఈశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఓటు వేయండి



షాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డాక్టర్ ప్రత్యూష

ఖిల్లాఘనపురం: రాష్ట్రం దేశంలోనే ఉన్నత స్థాయికి చేరేలా అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని షాపురంలో పల్లె నిద్ర చేపట్టిన ఆమె శనివారం ఉదయం మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రామంలోని ఇంటింటికీ తిరిగి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలాంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన ముస్లింలు

వనపర్తి: ఖిల్లాఘనపురం మండలంలోని మానాజిపేటకు చెందిన సుమారు 50 మంది ముస్లింలు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. శనివారం మంత్రి తన నివాసంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇన్నేళ్లు ముస్లింలను కాంగ్రెస్ ఓటు బ్యాంకు కోసమే ఉపయోగించుకుని వారి అభివృద్ధిని విస్మరించిందని మంత్రి ఈ సందర్భంగా ఆరోపించారు.

సీఎం కేసీఆర్ సభకు తరలిరండి



ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మక్తల్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు. శనివారం మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణం, గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారుశ్రీను, జెడ్పీటీసీ శివరంజని, శ్రీధర్‌గౌడ్, విండోఅధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుచేయాలి

అమరచింత: రాజ్యాంగ పరిరక్షణతో పాటు ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాల్లో సైతం దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జీఎస్ భవన్‌లో శనివారం దళిత మండల సమ్మిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, డీహెచ్‌పీఎస్ సంఘాల నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్‌తో డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మణిపూర్, ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలు, దళితులు, ఆదివాసీలపై దమనకాండ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి రాష్ట్రపతికి అందజేస్తామన్నారు. తమ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించే సదస్సును జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాల నుంచి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఈ శ్యాంసుందర్, మాషప్ప, ఎస్ రాజు, రవీందర్, అజయ్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకుడు

ఇంటింటి ప్రచారం

అమరచింత: మండల కేంద్రంలో శనివారం మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వాలంటూ తమ పార్టీ మేనిఫెస్టోలతో ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం ప్రపంచ దేశాల్లో తనదైన స్థానం దక్కించుకుందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగిస్తూ ప్రజల, ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నారని ఆరోపించారు. బీజేపీ గెలుపుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్, నరాల నారాయణ, అశోక్, మేర్వరాజు, క్యామ భాస్కర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: దేశం కోసం ధర్మం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాటు పడుతున్నారని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్లు మహేశ్వరి, నాగలక్ష్మి అన్నారు. శనివారం ఆత్మకూర్‌తో పాటు గ్రామాల్లో మక్తల్ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఆనంద్, చిన్ననర్సింహ, విష్ణురెడ్డి, నాగేందర్‌రెడ్డి, కొండపురం రాము, కుర్ని ఉదయ్, గాడిశేషు, రఘుయాదవ్, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, అశోక్, లక్ష్మీనారాయణ ఉన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఆత్మకూర్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 11న హైదరాబాద్‌లో తలపెట్టిన విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్జపాగ లక్ష్మణ్ కోరారు. శనివారం ఆత్మకూర్‌లో మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దండుశ్రీను, అజ్జపాగ మాసన్న, కట్టెలమిషన్ రాజు, గాలిపంపు శ్రీను, కర్రె శ్రీను, జానకీరాం, సోంబాబు, బోరెల్లి రాము, రేవల్లి శ్రీను తదితరులు ఉన్నారు.



ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని మాజీ మంత్రి, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం మండలంలోని చింతకుంట, మల్లాయిపల్లిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాధనకు పదవులకు రాజీనామా చేసి ఉద్యమం చేసిన వ్యక్తినని.. అధికారం, పదవుల కోసం అమ్ముడుపోయిన వ్యక్తిని కానని తెలిపారు. కాంగ్రెస్‌ని ఓడించేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎంలు కుట్రలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. నిరుద్యోగ యువత బాగుపడాలంటే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం మల్లాయిపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో–ఆర్డినేటర్ డా. కేతూరి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాముయాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రవికుమార్, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, రామస్వామి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

అహంకారానికి, ఆత్మ గౌరవానికి మధ్య పోటీ



ఆత్మకూర్‌లో..



కొత్తకోటలో నాయకులను పార్టీలో చేర్చుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట: దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలో అహంకారానికి, ఆత్మ గౌరవానికి మధ్య పోటీ జరుగుతుందని దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జెడ్పీటీసీ మాజీ సభ్యుడు డాక్టర్ పీజే బాబుతో పాటు పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు శనివారం జీఎమ్మార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీఎమ్మార్ మాట్లాడుతూ.. ప్రజలు అహంకారం, ఆక్రమాలు, అవినీతి వైపు ఉంటారా, లేక ఆత్మాభిమానం కోసం పనిచేసే కాంగ్రెస్ వైపు ఉంటారో ఆలోచించుకోవాలన్నారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తానని, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, వేముల శ్రీనువాస్‌రెడ్డి, గొల్లబాబు, బోయేజ్, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, బీచుపల్లి యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, బాలస్వామి, మాసన్న, శివరాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

వనపర్తి టౌన్: బీజేపీ చేతిలో కేంద్రం, బీఆర్‌ఎస్‌లో చేతిలో రాష్ట్ర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఏఐసీసీ మెడికల్ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదిత్యారెడ్డి మాట్లాడుతూ.. అవినీతి, కుల రాజకీయాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని, సమానత్వంతో పరిపాలించే కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కేంద్రం, రాష్ట్రం, వనపర్తి బాగుపడుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. జిల్లెల చిన్నారెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, చీర్ల జనార్దన్, కృష్ణబాబు, విజయవర్ధన్‌రెడ్డి, దివాకర్ యాదవ్, ఎండీ బాబా, వెంకటేష్, జానకీరాములు, దిలీప్, చరణ్, చిట్టెమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటే

ఆత్మకూర్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకునేందుకు కుట్రలు పూనుతున్నారని, ప్రజలు వారి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని గ్రామాల్లో మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి తరఫున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని నాయకులు అన్నారు. గంగాధర్‌గౌడ్, పరమేష్, శ్రీను, రహ్మతుల్లా, తులసీరాజ్‌యాదవ్, గంగాధర్, వెంకటన్న, అజ్మత్, జుబేర్ ఉన్నారు.

సంక్షేమ పథకాలను జనంలో తీసుకెళ్లండి



అమరచింత: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లి ప్రజలను కారు గుర్తుకు ఓటేసే విధంగా చైతన్యపర్చాలని మక్తల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్ కోరారు. పట్టణంలో శనివారం బీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మరేడి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి రైతు సమితి జిల్లా నాయకురాలు చిట్టెం సుచరిత హాజరై ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి పథకాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిందో వివరించాలని సూచించారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతటి నష్టాలను అనుభవించారో అన్న విషయాలను గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం సమావేశానికి తరలిరావాలి

ఈనెల 6న మక్తల్ నిర్వహించే నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశానికి సీఎం కేసీఆర్ వస్తున్నారని, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. సోమవారం మక్తల్ పట్టణం జన జాతరగా మారాలని ఇందుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, జెడ్పీటీసీ మార్క సరోజ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.